ప్రచురణార్థం/ప్రసారణార్థం

Date:4.9.2015

**కెయు ఉత్తమ అధ్యాపకులు**

కాకతీయ యునివర్సిటీ సీనియర్ ఆచార్యులు ఫార్మసీ విభాగం ప్రొ. సిద్ధి వీరేశం, ప్రొ. వి.కిషన్, తెలుగు విభాగం ప్రొ. బన్న అయిలయ్య రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ అధ్యాపక అవార్డులకు ఎంపికయ్యారు. రేపు హైద్రాబాద్‌లో జరిగే కార్యక్రమంలో వీరు అవార్డులు అందుకోనున్నారు.

ప్రొ. సిద్ధివీరేశం, ఫార్మసీ విభాగం

కరీంనగర్ జిల్లా కన్నారం గ్రామంలో 8 ఆగష్టు 1959లో జన్మించరిన ప్రొ. సిద్ధి వీరేశం 1991లో కెయు లోఅసిస్టెంట్ ప్రొఫెసర్‌గా చేరారు. 2008 నుండి ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. ఆయన వద్ద 17 మంది పి.హెచ్.డి. పూర్తి చేశారు. మరో 8 మంది పరిశోధన చేస్తున్నారు. 120 పరిశోధనా పత్రాలను ప్రచురించారు. 50 మంది ఎం.ఫార్మసీ విద్యార్థుల ప్రాజెక్టులను పర్యవేక్షించారు. దాదాపు 1.2 కోట్ల రూపాయల 12 పరిశోధనా ప్రాజెక్టులను విజయవంతంగా పూర్తి చేశారు. అమెరికాలో పోస్ట్ డాక్టరల్ పరిశోధన చేశారు. ఆయన రచించిన మెడిసినల్ ప్లాంట్ బయోటెక్నాలజీ ఫార్మసీ విద్యార్థులకు టెక్ట్స్ బుక్‌గా ఉపయోగపడుతోంది. నాలుగు సంవత్సరాలర పాటు ఇథియోపియాలో ప్రొఫెసర్‌గా పినచేశారు. 2011, 2012 సంవత్సరాలకు గాను జిపాట్ కేంద్ర పరీక్షకు జోనల్ కోఆర్డినేటర్‌గా వ్యవహరించారు. డా, మంజుశ్రీ పాల్ బెస్ట్ ఫార్మసీ సైంటిస్ట్, ఎన్‌పిఇఆర్ ఎమినెంట్ టీచర్ అవార్డు, ఆప్‌కాస్ట్ ఫార్మసీ సైంటిస్ట్ తో పాటు పలు అవార్డులు పొందారు.

ప్రొ. వి. కిషన్: ఫార్మసీ విభాగం

నల్గొండ దేవరకొండలో 24 జనవరి 1960న జన్మించిన ప్రొ. వీరబ్రహ్మం కిషన్ 1983లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా కెయులో చేరారు. 2004లో ప్రొఫెసర్‌గా పదోన్నతి పొందిరు. ఆయన 53 పరిశోధనా పత్రాలు పప్రచురించారు. 62.73 లక్షల రూపాలయల విలువగల ద 10 ప్రాజెక్టులను పూర్తి చేశారు. ఆయన వద్ద -10 మంది పి.హెచ్‌డి పూర్తి చేశారు. 8 మంది ప్రస్తుతం పరిశోధన చేస్తున్నారు. జర్మనీలో డాడ్ ఫెల్లోషిప్ పోస్ట్‌డాక్టరల్ పరిశోధన చేశారు. ఇండియన్ పార్మస్యుటికల్ అసోషియేషన్ అవార్డు, ఇండియన్ డ్రగ్స్ మాన్యుఫాక్చరర్స్ అసోషియేషన్ అవార్డు ఆప్టి అవార్డు పొందారు.

ప్రొ. బన్నా అయిలయ్య. తెలుగు విభాగం:

1964లో నర్సంపేటలో జన్మించిన ప్రొ. బన్నా అయిలయ్య 1991లో కెయులో అసిస్టెంట్ ప్రొఫసర్ గా చేరారు. 2008లో ప్రొఫెసర్‌గా పదోన్నతి పొందారు. 11 పుస్తకాలు రచించారు. 100 పరిశోధనా పత్రాలు ప్రచురింఆచరు. ఆయన వద్ద 10 మంది పిహెచ్‌డి 19మంది ఎం.ఫిల్ చేశారు. మరో 5 మంది పి.హెచ్.డి. చేస్తున్నారు. ఆయన రచించిన నిప్పుకణిక హైద్రాబాద్ యునివర్సిటీలో పాఠ్యపుస్తకంగా ఉంది. 17 సాహితీ పురస్కారాలుపొందారు. కెయులో పలు పరిపాలనా పదవులు నిర్వహించారు.